జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం - ప్రజల కోసం

కామారెడ్డి

బుధవారం 22 జనవరి 2025 www.prajajyothinews.com పేజీలు :04

## గ్రామ సభల్లో ముసాయిదా జాబితాల ఆమోదం: అదనపు కలెక్టర్ విక్టర్




**రాజంపేట (జుక్కల్) జనవరి 21 (ప్రజా జ్యోతి)** గ్రామ సభల్లో ముసాయిదా జాబితాలను చదివి వినిపించి, చర్చించి ఆమోదం పొందాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, తెలిపారు. మంగళవారం జుక్కల్ మండలంలోని చిన్న గుల్ల గ్రామంలో, పెద్ద కోడపగల్ మండలం చిన్న దేవిసింగ్ తాండాలో జరిగిన గ్రామ సభల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాల కోసం గత ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను గ్రామ సభల్లో వివరించి, ఆమోదం పొందాలని సూచించారు. ఇపుడు కొత్తగా దరఖాస్తు చేసుకున్న వాటిని తరువాత పరిశీలిస్తామని, దరఖాస్తులు స్వీకరించడం నిరంతర ప్రక్రియ అని తెలిపారు. గ్రామస్థులు ప్రజాపాలన ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, రెవిన్యూ సిబ్బంది, గ్రామీణాభివృద్ధి అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# గ్రామ సభల్లో లబ్ధిదారుల జాబితాలకు ఆమోదం

### - కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**రాజంపేట (బిక్కనూర్) జనవరి 21 (ప్రజా జ్యోతి)** రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల ముసాయిదా లబ్ధిదారుల జాబితాలను గ్రామ సభల్లో తెలియజేసి, ఆమోదం తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. మంగళవారం బిక్కనూర్ మండలం భాగీర్తిపల్లి, దోమకొండ మండలం లింగుపల్లి గ్రామ సభల్లో కలెక్టర్ పాల్గొని, దరఖాస్తుల కౌంటర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సాగుకు యోగ్యమైన భూములకు రైతు భరోసా అందించబడుతుందని, వ్యవసాయానికి యోగ్యంగా లేని భూముల వివరాలు గ్రామ సభల్లో తెలియజేయాలని సూచించారు. భూమిలేని పేదలకు ఉపాధి హామీ జాబ్ కార్డు ఉండి 2023-24 సంవత్సరంలో కనీసం 20 రోజుల పనిచేసిన వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద లబ్ధి కల్పించబడుతుందని తెలిపారు. కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు నిరంతర ప్రక్రియగా స్వీకరించబడతాయని, ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు సంబంధించి దరఖాస్తులపై పరిశీలన జరుగుతుందని వివరించారు. ఈ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరూ తమ దరఖాస్తులను గ్రామ సభల్లో సమర్పించాలని ఆయన సూచించారు. బిక్కనూర్ మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిణి రజిత మాట్లాడుతూ, ఈ నాలుగు పథకాలు ఈ నెల 26 నుండి ప్రారంభమవుతాయని, అర్హులు తమ దరఖాస్తులు వెంటనే సమర్పించాలని తెలిపారు. కలెక్టర్ దోమకొండ మండలం లింగుపల్లి గ్రామంలో దరఖాస్తుల స్వీకరణ కౌంటర్లను





పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్లు శివప్రసాద్, సంజయ్ రావు, దోమకొండ ప్రత్యేక అధికారి, జిల్లా ఉద్యాన వన అధికారి జ్యోతి, ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, రెవిన్యూ, పంచాయతీ, గ్రామీణాభివృద్ధి సిబ్బంది, ఆశలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వికలాంగులకు ఉపకరణాల పంపిణీ: కలెక్టర్

### - భేటీ బచావో, భేటీ పడావో పోస్టర్ల ఆవిష్కరణ



## గ్రామసభలో పాల్గొన్న అదనపు రెవెన్యూ కలెక్టర్

### - రెవెన్యూ కలెక్టర్ వి. విక్టర్




**రామారెడ్డి జనవరి 21 (ప్రజాజ్యోతి)** ప్రజాపాలన గ్రామ సభల్లో ముసాయిదా జాబితా లను చదివి వినిపించి, చర్చించి ఆమోదం పొందాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్ అన్నారు. మంగళవారం జుక్కల్ మండలం చిన్న గుళ్ళ, పెద్ద కోడపగల్ మండలం చిన్న దేవిసింగ్ తాండా లలో జరిగిన గ్రామ సభలలో ఆయన పాల్గొన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కొరకు గత ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను గ్రామ సభల్లో వివరించి, చర్చించి గ్రామ సభ ఆమోదం పొందాలని తెలిపారు. ఇపుడు కొత్తగా దరఖాస్తు చేసుకున్న వాటిని తరువాత పరిశీలించడం జరుగుతుందని, దరఖాస్తులు స్వీకరించడం నిరంతర ప్రక్రియ అని తెలిపారు. ఈ గ్రామ సభల్లో మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, రెవిన్యూ, గ్రామీణాభివృద్ధి సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థుల కోసం పాఠశాలలను సందర్శించిన విద్యాధికారి





**రాజంపేట జనవరి 21 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల విద్యాధికారి పూర్ణచందర్ తలమడ్ల ఎంపీపీఎస్ పాఠశాలను సందర్శించారు. విద్యార్థుల చదువులో ఎలాంటి అడ్డంకులు ఉండకుండా చూసేందుకు ప్రత్యేక దృష్టి పెట్టారు. తలమడ్ల గ్రామ పరిసర ప్రాంతాల్లోని పౌల్ట్రీ ఫారంలో గల 26 మంది బడి బయట పిల్లలను గుర్తించి, వారిని పాఠశాలలో చేర్పించారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి, విద్యార్థులకు రుచికరమైన భోజనం అందాలని సూచించారు. తర్వాత ఆరేపల్లి తండా పాఠశాలను సందర్శించి, విద్యార్థులతో మాట్లాడి వారి సామర్థ్యాలను పరీక్షించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న రిజిస్టర్లను తనిఖీ చేసి పాం॰శాల నిర్వహణపై ప్రత్యేక అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు రమేష్, గంగా మోహన్, ఉపాధ్యాయ బృందం, సీఆర్పీ సాయి రెడ్డి, లింగం తదితరులు పాల్గొన్నారు.

## అంగవైకల్యం కలిగిన వికలాంగులకు ఉపకరణాలు అందజేత

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్




**రామారెడ్డి జనవరి 21 (ప్రజా జ్యోతి)** వివిధ రకాల వైకల్యం కలిగిన వికలాంగులకు ఉపకరణాలు అలీమ్ కో వారిచే పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. స్థానిక కేవిఎస్ గార్డెన్ లో వికలాంగులకు ఉపకరణాల పంపిణీ కోసం ఎంపిక శిబిరాన్ని మంగళవారం అలీం కో హైదరాబాద్, జిల్లా సంక్షేమ శాఖ సంయుక్తంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి శిబిరానికి 572 మంది కామారెడ్డి నియోజక వర్గంలోని దివ్యాంగులు హాజరైనారు. ఇందులో ఎంపికచేయబడిన వారికి అలీం కో వారు ఉపకరణాలను ఉచితంగా పంపిణీ చేస్తారని తెలిపారు. ఇట్టి శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు. అర్హత కలిగిన వారికి ఉపకరణాలు అందించాలని తెలిపారు. అనంతరం భేటీ బాచావు భేటీ పడావో కార్యక్రమం ప్రారంభించి పదేళ్లు అయిన సందర్భంగా సంతకాల సేకరణలో భాగంగా కలెక్టర్ సంతకం చేశారు. అనంతరం పోస్టర్ లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి ఏ.ప్రమీల, దోమకొండ, కామారెడ్డి సి.డి. పి. ఒ.లు, సిబ్బంది పాల్గొన్నారు.

## 108 సిబ్బందికి కుర్చీలు, బకెట్లు అందజేత



**రాజంపేట జనవరి 21 (ప్రజాజ్యోతి)** రాజంపేట మండల కేంద్రానికి ఇటీవల ప్రభుత్వం 108 అత్యవసర సేవల వాహనాన్ని కేటాయించింది. ఈ వాహనంలో పని చేస్తున్న సిబ్బంది రాత్రి, పగలు తేడా లేకుండా ప్రజలకు సేవలు అందిస్తున్నారు. వారి కృషిని గమనించిన మండల కేంద్రానికి చెందిన దాత బల్ల ఆంజనేయులు గురువారం 108 సిబ్బందికి కుర్చీలు, బకెట్లు మరియు ఇతర నిత్యావసర వస్తువులు అందజేశారు. సేవలో నిత్యం నిరంతరం ఉన్న సిబ్బందికి ప్రోత్సాహాన్ని అందించడం ద్వారా బల్ల ఆంజనేయులు తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా 108 సిబ్బంది బల్ల ఆంజనేయులు గారికి కృతజ్ఞతలు తెలిపారు.

## నాన ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163 వ వేడుకలు



**రామారెడ్డి జనవరి 21 (ప్రజా జ్యోతి)** నాన ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం స్వామి వివేకానంద 163 వ జన్మతిథి వేడుకలు నిర్వహించారు. స్వామి వివేకానంద జన్మతిథి వేడుకలు పురస్కరించుకుని విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న కె.రాఘవి ప్రథమ స్థానంలో నిలిచి 500/- నగదు తో పాటుగా వివేకానంద సాహిత్యం, ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న షాగుఫ్తా ద్వితీయ స్థానంలో నిలిచి 250/- తో పాటుగా వివేకానంద సాహిత్యం గెలుపొందారు. **బండి ప్రవీణ్ మాట్లాడుతూ..!** వివేక దీప్తితో వికసిత వ్యక్తిత్వం వైపు యువత నడవాలి మరియు స్వామీజీ సందేశాన్ని ఆచరణలో చూపుతూ దేశ భక్తిని చాటాలి అని విద్యార్థుల్లో ప్రేరణ కలిగించాడు. ఇటువంటి కార్యక్రమాలకు తాను ఎల్లవేళలా సిద్ధంగా ఉంటానని విద్యార్థులలో మనోధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమానికి తన వంతుగా ప్రథమ,ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకి 750/- ఆర్థిక సాయం అందజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది. యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు.



## వికలాంగులకు ఉపకరణాల పంపిణీ: కలెక్టర్

### భేటీ బచావో, భేటీ పడావో పోస్టర్ల ఆవిష్కరణ



**రాజంపేట (కామారెడ్డి)జనవరి 21 (ప్రజా జ్యోతి)** కామారెడ్డిలోని కేవీఎస్ గార్డెన్‌లో వికలాంగులకు ఉపకరణాల పంపిణీ కోసం ఎంపిక శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ శిబిరాన్ని అలీమ్ కో హైదరాబాద్ మరియు జిల్లా సంక్షేమ శాఖ సంయుక్తంగా నిర్వహించగా, 572 మంది కామారెడ్డి నియోజకవర్గ దివ్యాంగులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, మాట్లాడుతూ, ఎంపికైన దివ్యాంగులకు అలీమ్ కో వారు ఉపకరణాలు ఉచితంగా అందజేస్తారని తెలిపారు. కలెక్టర్ శిబిరాన్ని పరిశీలించి, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఉపకరణాలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ భేటీ బచావో, భేటీ పడావో కార్యక్రమం పదేళ్ల వేడుకల సందర్భంగా సంతకాల సేకరణలో పాల్గొని, పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి ఏ. ప్రమీల, దోమకొండ మరియు కామారెడ్డి సీడీపీ ఓలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించాలి



**నాగిరెడ్డిపేట్,జనవరి 21 (ప్రజా జ్యోతి):** నాగిరెడ్డిపేట మండలంలోని అచ్చాయిపల్లి గ్రామంలో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ స్వచ్ఛంద సంస్థ మరియు కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో నగదు రహిత లావాదేవీల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ గ్రామీణ బ్యాంకు ధర్మారెడ్డి మేనేజర్ ప్రవీణ్ హాజరై స్వచ్ఛంద సంస్థ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ ప్రజలందరూ నగదు రహిత లావాదేవీల వైపు వెళ్లాలని లిక్విడిటీని తగ్గించి ఆన్లైన్ ద్వారా డబ్బులను పంపడం నేర్చుకోవాలి వీటితోపాటు 10 రూపాయల 20 రూపాయల నాణేలు అందరూ వాడాలి అవి చెల్లుబాటులో ఉన్నాయని ఆన్లైన్ ద్వారా డబ్బులు పంపే సమయంలో జాగ్రత్తలు వహించాలని,ఆర్థిక నిర్ణయాలను సమర్థవంతంగా తీసుకుని ఆర్థిక సంక్షేమాన్ని సాధించటమే ఆర్థిక అక్షరాస్యత, ప్రజలందరూ,మనం సంపాదించే సంపాదనలో కొంత మొత్తాన్ని, మన మరియు మన పిల్లల భవిష్యత్తు కోసం పొదుపు చేయాలని, ప్రైవేటు పెట్టుబడి సంస్థలలో కాకుండా, బ్యాంకులలో పొదుపు చేయాలని, బ్యాంకులలో పొదుపు చేయాలంటే మనకు బ్యాంకు ఖాతా ఉండాలని మన ఖాతాను మనం సక్రమంగా వాడినట్లయితే బ్యాంకు నుండి మనం సూక్ష్మ రుణాలను పొందవచ్చుని, వీటి ద్వారా మన కుటుంబం యొక్క ఆర్థిక స్థితిగతులను మెరుగుపరుచుకోవచ్చు,వీటితోపాటు మనకు ఏటీఎం వాడకం గురించి అందరూ తెలుసుకోవాలని, మరియు ప్రజా ప్రయోజత పథకాలైనా పీఎంఎస్బివై,పీఎంజ్బివై అటల్ పెన్షన్ యోజన,సుకన్య సమృద్ధి యోజన, పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ కౌన్సిలర్స్ మన్నె క్రిష్ణ జోడు లక్ష్మణ్,పంచాయితి కార్యదర్శి వెంకటరాములు,గ్రామ పెద్దలు కొంపల్లి రవి,బెస్తా లోకేష్,మదుకర్,దర్గయ్య,ఎల్లయ్య,పొచయ్య,నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యానవన క్షేత్రంలో ఎటువంటి నష్టం జరగలేదు

### -జిల్లా ఉద్యానవన అధికారిని జ్యోతి

**నాగిరెడ్డి పేట్,జనవరి21(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డి పేట్ మండలంలోని మాల్తుమ్మెద ప్రభుత్వ ఉద్యాన వన క్షేత్రంలో నష్టమేమి జరగలేదని జిల్లా ఉద్యానవన అధికారిని జ్యోతి అన్నారు. మంగళవారం అగ్ని ప్రమాదానికి గురైన ఉద్యాన వనక్షేత్రాన్ని ఆమె సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఉద్యాన వనక్షేత్రంలో మంటలు రావడానికి గల కారణాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. బయట నుండి మెరుగులు పడి వనక్షేత్రంలో మంటలు రావడంతో కింద ఉన్న పిచ్చి గడ్డి మాత్రమే కాలిందని దాంతో పాటు 35 మామిడి చెట్లు కాలిపోయాయని భారీ నష్టం ఏమీ జరగలేదని ఆమె అన్నారు. ఉద్యాన వన క్షేత్రంలో జరిగిన పరిణామాలను కమిషనర్ తెలియజేయన్నట్లు ఆమె పేర్కొన్నారు. ఆమె వెంట ఉద్యాన వన క్షేత్ర అధికారి కమలాకర్ రెడ్డి ఉన్నారు.

